తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# మఘువా యేది నీ రూపం?

*(author did not provide name)*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

మనసుని పులకించిన వసంత మాసమా
లేక వాన చినుకులో దాగున్న స్వాతి ముత్యమా
కన్నీటి చినుకులలో ఉత్పొంగిన ప్రేమ సాగరమా
లేక మౌనము తో నే వ్యక్తం చేసిన ప్రేమ గీతమా
మేఘాల పై పరుచుకున్న వెండి చీరవా
లేక మేఘాల లోనిండి వున్న కన్నీటి బాధవా
బంధాలలో బందీవైన బలహీన ఖైదీవా
లేక అనుబంధాలను చిగురించే వనమూలికవా
చిరునవ్వు జల్లుతో మనసునే మాయ చేసే ఇంద్రజాలానివా
లేక తియ్యని చూపులతోనే మనసుని గెలిచే ఐస్కాంతమువా
సుస్వరాల పాటలతో బాధలని మరిపించే కోయల స్వరానివా
లేక విరహపు ఆవిరితో కరిగిన ప్రేమ శిల్పానివా
మఘువా యేది నీ రూపం?

---

Post your comments on this article